6 వ తరగతి

సాంఘిక శాస్త్రం

నిర్మాణాత్మక పరీక్ష-III (లఘు పరీక్ష)

మార్కులు : 20 **సమయం : 45 ని.**

I. సరి అయిన జవాబును ఎన్నుకొని బ్రాకెట్ నందు గుర్తించుము **4 X ½ = 2 మా.**

1. ఈ లోగోకు సంబంధించిన పథకము ( )

A. జన్మభూమి B. డ్వాక్రా C. స్వచ్ఛ భారత్ D. ICDS

2. ప్రస్తుత మన రాష్ట్ర గవర్నర్ ( )

A. N.చంద్రబాబు నాయుడు B. E.S.L.నరసింహన్ C. K. చంద్రశేఖర్ రావు D. రామ్ నాద్ కోవింద్

3. గ్రామానికి ప్రథమ పౌరుడు ( )

A. MLA B. సర్పంచ్ C. ముఖ్యమంత్రి D. కలెక్టర్

4. కనీస మద్దతు ధరను నిర్ణయించునది ( )

A. FCI B. ప్రభుత్వం C. రైతు D. వ్యాపారి

II.ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానమిమ్ము **4 X 1 = 4 మా.**

5. MNREGA ని విస్తరించుము ?

6. రైతు బజారులోని ఉత్పత్తులకు ధరలు ఎవరు నిర్ణయిస్తారు ?

7. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుడిని ఎవరు ఎన్నుకుంటారు ?

8. ప్రజాస్వామ్యాన్ని నిర్వచించుము.

III.ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఆరు వాక్యాలలో సమాధానమిమ్ము **3 X 2 = 6 మా.**

9. మీ ఇంట్లో నిర్ణయాలు ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్నాయా ?

10. అంకిత భావంతో పని చేసే సర్పంచులు ఎదుర్కొనే సవాళ్ళను వివరించండి.

11. వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించాల్సిన అవసరముందని మీరు భావిస్తున్నారా ?

IV. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానమిమ్ము **2 X 4 = 8 మా.**

12. రైతు బజారు అంటే ఏమిటి ? దానిలో లాభాలు, లోపాలు ఏమిటి ?

13. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల నడిపిస్తే ఎలా ఉంటుంది ? పాఠశాల నడపటానికి అందరూ భాగస్వాములు కావాలని మీరు అనుకుంటున్నారా, లేక ప్రతినిధులను ఎన్నుకొని వారితో నడపాలని కోరుకుంటున్నారా ? కారణాలు తెలపండి.

14. ఈ చిత్రాన్ని గమనించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి .

i.పోటీ చేస్తున్న అభ్యర్థుల అభిప్రాయాలను ప్రజలు తెలుసుకోవటం ఎందుకు అవసరం ?

ii. శాశ్వత ప్రాతిపదికన సభ్యులు ఎన్నికైతే ఏమి జరుగుతుంది ?

iii.ప్రజల ఆలోచనకు, అవసరాలకు వ్యతిరేకంగా ప్రజాప్రతినిధులు పనిచేస్తారని మీరనుకుంటున్నారా ?

iv.ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎవరి మీదా పెత్తనం చెలాయించకుండా ఉండడానికి మనం ఏం చేయాలి?